కర్నూలు । నంద్యాల
వార్త
12 ఆగస్టు, 2024 సోమవారం పేజీలు 4

# శ్రీశైలం డ్యాం క్రస్ట్‌గేట్లు.. తగ్గింపు

**: పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి**

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు11, ప్రభాతవార్త**

శ్రీశైలం జలాశయంకు ఇంజనీర్లు క్రస్ట్‌గేట్లను తగ్గింపు చేసారు. వరద నీటి ప్రవాహం తగ్గడంతో శ్రీశైలం రిజర్వాయర్ 6 క్రస్ట్‌గేట్లను ఉంచి దిగువకు నీటిని విడుదల చేయడం జరుగుతుంది. ఆదివారం సాయంత్రం 3 గంటల సమయానికి 882.70 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 202.9673 టియంసిలుగా నమొదు అయింది. ఎగువ జూరాల నుండి స్పిల్‌వే ద్వారా 43,458 క్యూసేక్కులు, విద్యుత్‌ఉత్పత్తి ద్వారా 38,119 క్యూసేక్కులు, సుంకేసుల నుండి 30,117 క్యూసేక్కు నీరు, మొత్తం శ్రీశైలం జలాశయంకు ఇన్‌ఫ్లోగా 1,11,754 క్యూసేక్కుల నీరు వచ్చిచేరుతుంది. ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాం 6 రేడియల్ క్రస్ట్‌గేట్లను ఒకొక్క క్రస్ట్‌గేటు 10 అడుగుల మేరకు తగ్గించి స్పిల్‌వే గుండా 1,62,114 క్యూసేక్యూల నీటిని, కుడిగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 30,630 క్యూసేక్కుల నీరు, ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 37,540 క్యూసేక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం రెండు జలవిధ్యుత్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తిని జేన్‌కో అధికారులు కొనసాగిస్తున్నారు. శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతున్న ఇన్‌ఫ్లో తగ్గుముఖం పట్టినప్పట్టడంతో గేట్ల సంఖ్యాను తగ్గిస్తున్నారు.



# తుంగభద్ర డ్యాంకు.. గండి..!



- కొట్టుకుపోయిన డ్యాంకు ఉన్న 19వ గేట్..
- గేట్ లింక్ తెగిపోవడంతో దిగువకు వృథాగా నీరు..
- అప్రమత్తమైన ఏపి ప్రభుత్వం..
- మంత్రులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు..
- హోస్పెట్ డ్యాంకు వెళ్లిన నిపుణుల బృందం..
- నదీతీర ప్రాంత మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన..

**కోసిగి, ప్రభాతవార్త :**



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు, అనంతపురం జిల్లాలకు జీవనాడి, రాయలసీమకు గుండెకాయలాంటి తుంగభద్ర డ్యాంకు గండి పడింది..తుంగభద్రడ్యాంకు ఏర్పాటు చేసిన గేట్లలో 19వ గేట్ వరద నీటి ఉధృతికి కొట్టుకుని పోయింది.. గేట్‌కు ఉన్న లింక్ చైన్ తెగిపోవడంతో దిగువకు నదిలోకిసుమారు లక్ష క్యూసెక్కుల నీరు వృధాగా వెళ్తోంది.. విషయం తెలుసుకున్న ఏపి ప్రభుత్వం వెంటనే అప్రమత్తమయింది.. దీంతో తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతాలలోని మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల ద్వారా సూచనలు చేసారు.. తుంగభద్ర డ్యాం గేట్ కొట్టుకుపోయిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే మంత్రులతో మాట్లాడి డ్యాంకు సంబందించి గేట్ మరమ్మత్తుల పనులు చేపట్టేలా చూడాలని సీఎం మంత్రులను కోరారు.. గేట్ ప్రత్యామ్నాయం కోసంఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయం చేసేందుకు సిద్దంగా ఉందని పయ్యావుల కేశవ్ కర్ణాటక ప్రభుత్వానికి సూచించారు..**





కర్ణాటక రాష్ట్రం హోస్పెట్ వద్ద ఉన్న తుంగభద్ర డ్యామ్‌లో చైన్ లింక్ తెగిపోవడంతో డ్యాంకు ఉన్న గేట్‌లలో 19వ గేట్ కొట్టుకొనిపోయింది.. గేట్‌కు ఉన్న లింక్ చైన్ లాక్ సిస్టం లేకపోవడంతో ఈ గేట్ ఊడిపోయినట్లు తెలుస్తోంది.. దీంతో ముందుగా 35 వేల క్యూసెక్కుల వరద నీరు వృథాగా పోయింది.. అంతకంతకు పెరుగు నీరు ఉధృతి పెరిగి మధ్యాహ్ననానికి సుమారు లక్ష క్యూసెక్కుల వరకు దిగువకు నీరు వెళ్లడంతో నది ప్రవాహక తీర ప్రాంతాలైన కౌతాళం, కోసిగి, మంత్రాల యం, నందవరం మండలాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేసారు.. ముఖ్యంగా ఈ సంఘటన గురించి తెలియగానే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రులతో చర్చించారు.. రాయలసీమకు గుండెకాయలాంటి తుంగభద్ర డ్యాం గేటును సాధ్యమైనంత వరకు...

• వివరాలు 2లో

## అధికారుల నిర్లక్ష్యంతోనే తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయాయి

**కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**



తుంగభద్ర డ్యామ్ 19వ గేటు కొట్టుకోపోవడంలో తుంగభద్ర డా ్యమ్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి ఆరోపిం చారు. ఆదివారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరు లతో మాట్లాడుతూ గతంలో హైదరాబాద్ నవాబ్, మైసూర్ మహారాజ్ గార్లు నిర్మించిన ఈ తుంగభద్ర డ్యామ్ వల్ల కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వేలాది ఎకరాలకు సాగునీరే కాక త్రాగునీటిని కూడ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. ఈడ్యామ్ గేటు కొట్టుకుపోవడానికి ప్రధాన కారకులు డ్యామ్ నీటి పారుదల అధికారులే అన్నారు. ప్రస్తుతం నీటి పారుదల అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడి వారిని అప్రమత్తం చేశారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలకు చెందిన మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, కర్నూలు నియోజకవర్గాల్లో ప్రజలు అప్రమత ంగా ఉండాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీరు వృధా అయినప్పటికి 40 టిఎంసి నీరు ఉంటుందని ఒక కారు పంటకు ఇబ్బంది ఉండకపోవచ్చుని తెలిపారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికై.. పాఠశాలల సంఖ్య పెంచాలి

**- మంత్రి నారా లోకేష్‌ను కలిసిన గుడిసె కృష్ణమ్మ**

**ఆదోని, ఆగస్టు 11, ప్రభాతవార్త**



కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికై పాఠశాలల సంఖ్య పెంచాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి నారా లోకేష్ నివాసంలో నారా లోకేష్‌ను గుడిసె ఆది కృష్ణమ్మ మర్యాద పూర్వకంగా కలిశారు. పాఠశాలల సంఖ్య పెంచాలని, తల్లిదండ్రులు వలసలు పోతున్న విద్యార్థుల కోసం హాస్టల్స్ సంఖ్య పెంచాలని, రైతాంగ అభివృద్ధి కోసం సాగు, తాగునీరు సౌకర్యాలు కల్పించాలని మంత్రికి విన్నవించినట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు వున్నారు.

# నామినేషన్,కొటేషన్ పనుల పేరిట.. మల్లన్న నిధులకు గాలం..!?

**: కమీషనర్ అనుమతుల్లేని పనులకు బిల్లులు చెల్లింపులా...?**
**: ఈ అక్రమాల గుట్టు విప్పవా మల్లన్న స్వామి...!**



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు11, ప్రభాతవార్త**

మల్లన్నక్షే త్రంలోని అభివృద్ధి పనులంటేనే అక్రమాలకు..? అవినీతికి..? అడ్డగా మారాయని, చేసేది, గోరంతా తవ్వేది కొండంతా అన్న సామేతలా పనుల నిర్వహణాలోపం కొట్టోచ్చినట్లు ఇంజనీరింగ్‌శాఖను వెక్కిరిస్తున్నాయి. అభివృద్ధి మంత్రం జపంతో నామినేషన్ పనుల పేరిటా మల్లన్న నిధులకు కొందరు ఇంజనీర్లు గాలం వేస్తున్నారన్న ఆరోపణలు క్షేత్రంలో వెల్లువేత్తు తున్నాయి. బినామీ గుత్తేదారులతో గత మూడు ఏండ్ల కాలంలో నామినేషన్, కొటేషన్లు, టెండర్ పనుల పేరిటా కొట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి బిల్లులు దండుకున్నారని కొందరు గుత్తేదారులు గుసగుసలాడుతున్నారు. ఈ అక్రమాలు జరిగాయన్నా పుకార్లాలో వాస్తవాలు ఉన్నాట్లేనా...? ఉంటే ఎవరేవరి వాటా ఎంత..? ఇందులో పాత్రదారులేవరు..? సూత్రదారు లేవరు..? అన్నది మల్లన్న స్వామి నిగ్గుతెల్చా ల్సి ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో కొందరు ఇంజనీర్లు తమకు అనుకూలమైన గుత్తేదారులను వంతు పెట్టుకొని లోగుట్టు పోక్కకుండా మల్లన్న సోమ్ముకు ఎసరుబెట్టుతు న్నారని విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. ఈ అక్రమాల గుట్టు విప్పవా మల్లన్న స్వామి అంటూ భక్తులు వేడుకుంటు న్నారు. శ్రీశైలక్షేత్రంలో గత మూడు ఏండ్లలో ఇంజనీరింగ్‌శాఖ అధికారులు చేసిన పనుల్లో అక్రమాలకు తెరలేపారన్న విషయం క్షేత్ర ఉద్యోగుల్లో చర్చానీయాంశగా మారింది. గత క్షేత్రపరిపాలనాధికారి కాలంలో చేసిన నామినేషన్, కొటేషన్ల, టెండర్ బిల్లులు 2022 వ సంవత్సరం నుండి 2024 వ సంవత్సరం వరకు జరిగిన పనుల రికార్డులను పరిశీలిస్తే అక్రమాల చిట్ట బయటకు పోక్కుతుందని క్షేత్ర ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది. కొటేషన్, నామినేషన్ల పనులకు దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు ఎంత వరకు ఉన్నాయన్నా విషయం ప్రశ్నర్థాకంగా ఉంది. అదే విధంగా కొన్ని టెండర్ పనులు కూడా తమకు అనతికూలమైన గుత్తేదారులకు పనులు దక్కెలా చూసి కొందరు ఇంజనీర్లు జెబులు నింపుకున్నారన్నా ఆరోపణలు వెల్లువేతుతున్నాయి. గత ఈఓ హయంలో చేసిన కొటేషన్, నామినేషన్, టెండర్ పనులకు సంబం దించిన బిల్లులను క్షేత్రపాలనాధికారి మార్పుతో పెద్ద మొత్తంలో ఇంజనీరింగ్ అధికారులు బిల్లులు చెయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ బిల్లుల చెల్లింపుల్లో గత ఈఓ అభ్యంతరాలు వెల ్లబుచ్చడంతో నిలిచిపోయా యన్నా వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ అవినీతి అక్రమాల





గుట్టురట్టు కావాలంటే శ్రీశైలం ఇంజనీరింగ్‌శాఖలో జరిగిన అబివృద్ధి, అక్రమాలపై విజిలేన్స్, ఎసిబి అధికారులు దృష్టి సారిస్తే మల్లన్న ఆదాయంకు సమకూరుతుందని భక్తులు కోరుతున్నారు.

**అక్రమాల గుట్టు విప్పాలంటే ఇలా...!**

2022, 2024 వ సంవత ్సర కాలంలో జరిగిన పనులపై విజిలేన్స్, ఎసిబి అధికారులు ఇంజనీరింగ్ విభాగంలో పనులకు సంబదించిన రికార్డులు వర్కురిజిష్టర్, టెక్నికల్ రిజిష్టర్, ఈ. యం. డి రిజిష్టర్, అగ్రిమెంటు రిజిష్టర్, కొటేషన్ రిజిష్టర్, యం బుక్ జులై 2022 నుండి ఆగస్టు 2024 వ సంవత్సరం వరకు, నెంబరింగ్ రిజిష్టర్, రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని మల్లన్న భక్తులు కొరుతున్నారు. అదే విధంగా ఎస్టేమెట్ విలువను పెంచి రివైజ్డ్ చేసి పనులు నిర్వహించారన్నా విమర్శలు ఇంజనీరింగ్ విభాగంపై లేకపోలేదు. ఈ క్రమంలోనే ఇంజనీరింగ్ పనులు చేసే గుత్తేదారులు మెటిరియల్ సప్లయ్ అనేది ఇంజనీరింగ్ విభాగం స్టోర్‌లో స్టాక్ రిజిష్టర్‌లో రికార్డు కాకామునుపే ఖాళీ బిల్లులు గుత్తేదారులు ఇవ్వడం జరుగుతుందన్న ఆరోపణలు కూడా గుప్పుమంటున్నాయి. కొందరు ఇంజనీర్లు బినామీలుగా తమ బందు బలగంతో పనులు చెయించడం క్షేత్రంలో పరిపాటిగా సాగుతుందని విమర్శలు ఊపందుకుంటున్నాయి. శ్రీశైలం ఇంజనీరింగ్ విభాగంలో త్రవ్వేకొద్ది అక్రమాలు వెలుగు చూస్తాయని క్షేత్ర ఉద్యోగులు చర్చించుకోవడం గమనార్హం.

**ఈఈ వివరణ:** సంబందింత ఈఈ రామకృష్ణకు చరవాణీ ద్వారా వివరణ కొరేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా పనిలో ఉన్నాను నేను ఫ్రీ అయిన తరువాత పోన్ చేస్తాను అని సమాచారం ఇవ్వడం జరిగింది.

## తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం, ఆగస్టు 11, ప్రభాతవార్త:**



మంత్రాలయం నియోజకవర్గంలోని తుంగభద్ర నదీతీర ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ కర్ణాటక రాష్ట్రంలోని తుంగభద్ర డ్యాం 19వగేట్ చైన్‌లింక్‌తెగి వరదనీటికి కొట్టుకొని పోయింది. దీంతో డ్యాంనుండి సుమారు 50వేల క్యూసెక్కుల నీరు దిగువకు వస్తున్న నేపథ్యంలో నదీతీర ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచి ంచారు. కర్నూలు జిల్లాలోని కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం, సి. బెళగల్ మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా నదీతీరంలోని రైతులు ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ మోటర్లను ఒడ్డున ఏర్పాటు చేసుకోవాలన్నారు. అధికారులు కూడా జాగ్రత్తలు పాటించి ఎటువంటి నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నదీతీర ప్రాంత.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఆలూరు తెదేపా ఇంచార్ జ వీరభద్రగౌడ్**

**ఆలూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లాలోని కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం, సి బెళగల్ మండలాల్లోని నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత ్తంగా ఉండాలని ఆలూరు తెదేపా ఇంచార్ జ వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని హొస్పేట వద్ద ఉన్న తుంగభద్ర డ్యాం 19వ గేటు చైన్‌లింక్ తెగి వరద నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిందని దీంతో డ్యాం నుండి దాదాపు 50వేల క్యుసెక్కుల నీరు దిగువకు వస్తున్న నీరు వృధా కాకుండ వెంటనే చర్యలు తీసుకోవాలని అలాగే నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుంగభద్ర డ్యాంను నమ్ముకుని వేలాది ఎకరాల్లో రైతన్నలు పంటలు సాగు చేసుకున్నారన్నారు. అంతేకాకుండ పంటపొలాల్లో పైర్లకు సాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసుకున్న మోటర్లను రైతులు ఒడ్డున ఏర్పాటు చేసుకోవాలన్నారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండి ఎలాంటి నష్టం జరుగకుండ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# దేవుని గుడి కట్టనివ్వరా : బైరెడ్డి

**: అభ్యంతరం వ్యక్తం చేసిన ప్రజాసంఘాల నాయకులు**
**: నేడు ఇది జరిగింది.. రేపు ఏమి జరుగుతుందో...**

**నందికొట్కూరుటౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త :**

మీరు నాస్తికులా.. దేవుని గుడి కట్ట నివ్వరా.. చూడండి మీరు దేవుడి గుడి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు, పూజను అడ్డుకుంటు న్నారు, టెంకాయ కొట్టనివ్వరా అంటూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి తీవ్ర స్థాయిలో ప్రజాసంఘాల నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నందికొట్కూరు పట్టణంలో పాండు రంగ స్వామి దేవాలయ విస్తరణ సమస్య రాజకీయ రగడకు కేంద్ర బిందువు అయ్యింది. నందికొట్కూరు పట్టణ నడిబొడ్డున పాండు రంగస్వామి దేవాలయం ఉంది. అయితే ఆ దేవాలయానికి సమీపంలో కొంత స్థలం ఖాళీగా ఉంది. ఇది దేవాలయానికి చెందినది అని ఒక కమ్యూనిటీ వాళ్లు అంటున్నారు. ఇది ప్రభుత్వ స్థలం, దీనిపై కొందరు కార్మికులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని మున్సిపాలిటీకి పన్ను కడుతూ జీవనం సాగిస్తున్నామని ప్రజాసంఘాల నాయకులు అంటున్నారు. అయితే దేవాలయ వర్గీయులు సమస్య పరిష్కారానికై బైరెడ్డి రాజశేఖరరెడ్డిని ఆశ్రయించడంతో దీనికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. దేవాలయ సమీపంలో



ఉన్న అదనపు స్థలంలో దేవాలయ విస్తరణ పనులు చేపట్టాలని దేవాలయ కమిటీకి చెందిన సభ్యులు కోరడంతో ఆదివారం భూమి పూజ చేసేందుకు బైరెడ్డి రాజశేఖరరెడ్డి వచ్చారు. అదే సమయంలో అక్కడ దుకాణా లు ఏర్పాటు చేసుకున్న వారికి అండగా ప్రజాసంఘాలు రంగ ప్రవేశం చేశాయి. దీంతో బైరెడ్డి భూమి పూజ చేస్తుండగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పక్కీర్‌సాహెబ్, రైతు సంఘం జిల్లా నాయకులు బెస్త రాజు, సిఐటియు రూరల్ కార్యదర్శి నాగన్న, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బాబుతో పాటు పలువురు సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ స్థలం దేవాలయానికి చెందినది కాదని, ఇక్కడ భూమి పూజ చేయడం పద్ధతి కాదంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ దేవుడికి కూడా పూజ చేయనివ్వరా, మీరు ఎవరు దేవుడి స్థలానికి అభ్యంతరం చెప్పేందుకు, కనీసం టెంకాయ కూడా కొట్టనివ్వరా, మీ సమస్య ఏమైనా ఉంటే చూసుకుందాం అంటూ ఆ స్థలంలో టెంకాయ కొట్టి పూజ చేసి స్వయంగా పునాదుల పనులు ప్రారంభించారు. ఇంతటితో అక్కడి నుంచి తాత్కాళికంగా ఎవరిదారిన వారు వెళ్లిపోయారు. మరి నేడు ఇది జరిగింది, రేపు ఏమి జరుగుతుందో అంటూ స్థానికులు చర్చించుకుంటూ వెళ్లిపోయారు.

## దేవాలయాల స్థలాలు కబ్జా చేస్తే క్షమించేది లేదు



**నందికొట్కూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

పట్టణంలోని దేవాలయాల, చర్చీల, మసీదుల స్థలాలు కబ్జా చేస్తే క్షమించేది లేదని వారి భరతం పడుతామని మాజీ శాసనసభ్యులు సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం తన స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు పేదల కోసం కాలనీలు ఏర్పాటు చేసి ఆనాడు పట్టాలు ఇచ్చామని కాని నేడు కొంత మంది వాటిని కబ్జా చేశారని వాటిని పేదలకు దక్కేలా చూస్తామన్నారు. శ్రీ పాండురగ్గస్వామి దేవాలయ నిర్మాణానికి 1997లో సర్వే నెంబర్ 410/ 1లో లేఔట్ ప్రకారం దాదాపు 27 సెంట్లు స్థలం కేటాయించడం జరిగిందని దానిని కూడ కొంత మంది కందువాలు వేసుకొని కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారని వారి ఆటలు సాగవని ఆయన తెలిపారు. అలాగే పట్టణ సమీపంలోని పగిడ్యాల రోడ్డు నందు వికలాంగుల కొరకు భూమిని కేటాయించి పట్టాలు ఇచ్చామని అయితే కొంత మంది దానిని ఆక్రమించారని ఇంత వరకు వికలాంగులకు న్యాయం జరగలేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆక్రమణల నిగ్గు తేల్చేందుకు కమిటీని ఏర్పాటు చేశారని దీంతో పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ రసూల్, కౌన్సిలర్ చాంద్‌బాషా, గుణశేఖర్‌రెడ్డి, నాగేశ్వర రావు, షుకూర్‌మియ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో పెద్దకడుబూరు అయ్యప్పరెడ్డి వెంకట్‌రెడ్డి

**- 218 గ్రామాల్లో సత్యాగ్రహ దీక్షల్లో పాల్గొన్న వెంకట్‌రెడ్డి**

**- 1942లో గాంధీని కలిసిన వెంకట్‌రెడ్డి**

**- క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లిన వెంకట్‌రెడ్డి**

**పెద్దకడుబూరు. ఆగస్టు 11, ప్రభాతవార్త** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన అయ్యప్పరెడ్డి వెంకట్‌రెడ్డి నాటి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దాదాపు 218గ్రామాల్లో పర్యటించి బ్రిటీష్ ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ గాంధీజీ ఆలోచనలను ప్రవేశం చేస్తూ సత్యాగ్రహ దీక్షలో పాల్గొంటూ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నడుంబిగించారు. అటువంటి మహానుభావుడు పెద్దకడుబూరులో గ్రామంలో 21-8-1911లో జన్మించారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో దేశానికి చేసిన కృషి వెలకట్టలేనిదని పలువురు గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ అటువంటి స్వాతంత్ర్య సమరయోధుడు కుటుంబానికి నేటికీ గౌరవం దక్కకపోవడం భాద కలిగిస్తుందని పలువురు గ్రామప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం వెంకట్‌రెడ్డి మనవళ్లు పెద్దకడుబూరులో వ్యవసాయం చేస్తున్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ వేడుకలనైనా ప్రభుత్వ పెద్దలు, పాలకులు అయ్యప్పరెడ్డి, వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆహ్వానించి వారిని గౌరవించవలసిన అవసరం ఎంతైనా ఉందని గ్రామప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఆయన కృషిని జిల్లా, రాష్ట్రస్థాయి నేతలకు తీసుకెళ్లాల్సిన భాద్యత స్థానిక నాయకులు, పాలకులు, అధికారులపై ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వెంకట్‌రెడ్డి చరిత్ర విద్యార్థులకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కీ.శే అయ్యప్పరెడ్డి వెంకట్‌రెడ్డి 23-1-1941లో పెద్దకడుబూరు పంచాయతీ కట్ట నందు సత్యాగ్రహ దీక్ష చేసిన అనంతరం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేందుకు బయలుదేరారు. అరెకల్, కోటేకల్ ఎమ్మిగనూరు నది కైరవాడి, గాజులదిన్నె ప్రాజెక్టు, కర్నూలు, బళ్లారి మీదుగా వెళ్లినట్లు ఆయన డైరీలో రాసుకున్నారు. ఆ డైరీని ఆయన మనవళ్లు విలేకర్లకు పంపించారు. వెంకట్‌రెడ్డి ఆదవాని బృందంతో కలిసి అనేక నగరాల్లో పర్యటిస్తూ గాంధీజీ పిలుపు మేరకు అనేక సత్యాగ్రహ దీక్షల్లో పాల్గొన్నట్లు వారు తెలిపారు. 11-5-1942లో వర్ధాలోని సేవ గ్రామంలో గాంధీజీని



సందర్శించారు. నాగ్‌పూర్‌కు చేరుకున్న వెంకట్‌రెడ్డి బృందాన్ని పోలీసులు అరెస్టు చేసి బళ్లారి జైలుకు తరలించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం సొంత గ్రామానికి చేరుకుని 22-2-1963లో మృతిచెందారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ, ఆగస్టు 11, ప్రభాతవార్త**



టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి డి రామచంద్రనాయుడు, వెంకట్‌నాయుడులు రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులను, అభివృద్ధిని మంత్రి నారా లోకేష్‌కు వివరించారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**చిలకలడోణ(మంత్రాలయం), ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచితవైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్, హైకోర్టు న్యాయవాది కాకర్ల చంద్రశేఖర్‌లు ముఖ్య అథితిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమీలియో హాస్పిటల్ యాజమాన్యం ఈ వైద్యశిబిరం నిర్వహించడం గర్వకారణమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉచితంగా వైద్యం కల్పించాలనే సదుద్దేశంతో ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేశారన్నారు. ఈ వైద్యశిబిరంలో అధిక సంఖ్యలో రోగులు పాల్గొని వైద ్యసేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమ ంలో నేపాల్ మాదిగ, రంగన్న, రజాక్, హనుమప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలి



**మంత్రాలయం, ఆగస్టు 11, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలని ఆర్‌యుఎస్ఎఫ్ నాయకులు ఖాజా అన్నారు. ఆదివారం హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరుతూ టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం కావున అధికంగా వలసలు వెళుతుంటారన్నారు. ఆ వలసలను దృష్టిలో ఉంచుకొని బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నా, ఉత్తీర్ణత శాతం పెరగాలన్నా బాలికలకు తప్పనిసరిగా హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వీరివెంట నాయకులు రామాంజి, శేక్షావలి తదితరులు ఉన్నారు.

# బిజెపి తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు

**ఆదోని, ఆగస్టు 11, ప్రభాతవార్త**



వాల్మీకినగర్ వైసిపి కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. బోయ నాగిరెడ్డి, బోయ అనిల్, బోయ రఘు, బోయ వీరేష్, బోయ బాలరాజు, బోయ లక్ష్మినారాయణ, సిద్దు, బోయ ఈరమ్మ, బోయ త్రివేణి, బోయ జానకి, బోయ కృష్ణకుమారి, బోయ హనుమంతప్పతో పాటు దాదాపు 120మంది వైసిపి కార్యకర్తలు బిజెపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్థసారథి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపిలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ బిజెపి ఆశయాలు నచ్చి, మోడీ ఆశయాలు మెచ్చి పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్, ఆదోని అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజుగౌడ్, పట్టణ అధ్యక్షులు జిందే సాయి పాల్గొన్నారు.

# దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**ఆలూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం దేవరగట్టు ఎతైన కొండల్లో వెలిసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా దేవరగట్టు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# క్రాస్ రెగ్యులెటర్ నుంచి 25 వేల క్యూసెక్కుల నీటి విడుదల



**పాములపాడు, ఆగస్టు 11, ప్రభాతవార్త:** బానకచర్ల క్రాస్‌రెగ్యులెటర్ నుంచి 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వద్వారా బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు 25 వేల క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. అక్కడి నుంచి తెలుగు గంగ ఉప కాల్వలకు 9 వేల క్యూసెక్కులు, జిఎన్ఎస్ఎస్ కాల్వకు 12 వేల క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్ చానల్ కాల్వకు 4 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగంగ ఎఈ దేవేంద్ర ఆదివారం తెలిపారు.

# కార్యకర్తను ఓదార్చిన భూమా

**నంద్యాల, అగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని తెలుగు దేశం పార్టి వీరాబిమాని అయిన రామకృష్ణ ప్రదాన వశాత్తు కింద పడి అసుపత్రిలో చికిత్స పొందుతుండగా మాజీ యంయల్ఏ భూమా బ్రహ్మానందరెడ్డి అసుప త్రికవ వెల్లి పరామర్శించారు. 23వవార్డుకి చెందిన టిడిపి వీరాబిమాని పల్లపు రామకృష్ణ ప్రమాదమునకు గురి అయి ప్రభుత్వం అసుప త్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న భూమా బ్రహ్మానందరెడ్డి అక్కడిక చేరుకుని పరామర్శించారు.



# తుంగభద్ర డ్యాంకు గండి..

**(మొదటి పేజీ తరువాయి ) :** పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రులకు సూచించారు.. నదీతీర ప్రాంత ప్రజలు ఎవ్వరు కూడా ఆందోళన చెందరాదని, నదీ సమీపంలోకి వెళ్ల కుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు ఆయా గ్రామాల్లో దండోరా వేయించారు.. ఈ డ్యాం నీటిని నమ్ముకుని లక్షలాది మందిరైతులు వివిధ పంటలను వేసుకున్నారు.. దీనిని దృష్టిలో ఉంచుకుని కొట్టుకుని పోయిన డ్యాం గేట్‌ను పునరుద్దరించేందుకు ప్రభుత్వంముందుకు వచ్చింది.. ముఖ్యంగా తుంగ భద్ర డ్యాం పురాతనమైన డ్యాం కావడంతో స్టాప్ లాక్ గేట్ అలైన్‌మెంట్ డిజైన్ లేదని, ఇదిఆంధ్రప్రదేశ్‌కు నష్టం కలిగించే అంశమని నిమ్మల రామానాయుడు తెలిపారు..నీటి వృథాను అరికట్టేందుకు అవసరమైన సహాయకసహకారం అందించి వృథాగా వెళ్తున్న నీటికి అడ్డుకట్ట వేస్తామని చెప్పారు..

**డ్యాం గేట్‌కు మరమ్మత్తులు చేపట్టిన నిపుణుల బృందం:** కర్ణాటక రాష్ట్రంలోని హొస్పేట్ వద్ద నున్న తుంగభద్ర నది డ్యాంకు ఉన్న గేట్లలో 19వ గేట్ కొట్టుకుని పోవడంతో కిందికి నదిలోకినీరు వృథాగా వెళ్తుండడంతో ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా పరిధిలో ఉన్న నదీతీర పరివాహక ప్రాంతాలైన కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం మండలాల గ్రామాల్లోకి నీరు చేరింది.. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు.. కాగా అప్రమత్తమైన ఏపి ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వానికి తమవంతు సహాయం అందిస్తామని చెప్పడంతో అటు బెంగుళూరునుండి, చెన్నై నుండి ఇంజనీరు నిపుణుల బృందంను డ్యాం వద్దకు రప్పించారు..దీంతో వారు ఆదివారం డ్యాంకు చేరుకుని కొట్టుకుని పోయిన గేట్ ప్రాంతంలోని లింక్ చైన్‌ను, గేట్‌ను మరమ్మత్తులు చేపట్టేందుకు కసరత్తులు ప్రారంభించారు...

# వెలుగోడులో మాజీ మంత్రి బుడ్డా వెంగళ్‌రెడ్డి వర్ధంతి



**వెలుగోడు, ఆగష్టు 11, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి బుడ్డా వెంగళ్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బుడ్డా వెంగళ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులు నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆ పార్టీ నాయకులు యుగందర్‌రెడ్డి, సలాం, అమీర్ అంజా, శంకర్‌రెడ్డి, సి శ్రీను, వెంకటేశ్వర్లు, గోకారిలు మాట్లాడుతూ రైతాంగ సంక్షేమం కోసం బుడ్డా వెంగళ్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు బుడ్డా వెంగళ్‌రెడ్డి అని తెలిపారు.

# నాణ్యతకు...మన్నికకు కేరాఫ్...కేరాఫ్ "మలబార్"

**- అఫర్లతో ఆకట్టుకుంటున్న ప్రపంచ వాణిజ్య సంస్థ**

**- సామాజిక సేవలో ముందంజలో ఉండడం అభినందనీయం**

**- పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి**



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 11, ప్రభాతవార్త:** కొనుగోలుదారులు అభిరుచికి అనుగుణంగా బంగారు అభరణాలు రూపొందిస్తు...అందరి మన్ననలు పొందుతున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ ప్రపంచ వాణిజ్య రంగంలో ధీటుగా రాణిసో ్తందన్నారు. ఈసందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కర్నూలు షోరూంను ఆదివారం ఆమె చేతులమీదుగా పునఃప్రారంభించారు. ఈసందర్భంగా బంగారు అభరణాల మన్నిక, తరుగు, వజ్రభరణాల తయారీ తదితర అంశాలను షోరూం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ బంగారు అభరణాలు కొనుగోలుదారుల అభిరుచికనుగుణంగా రూపొందించిన బంగారం, వజ్రాలు, పోల్కీ విలువైన రత్నాలు ప్లాటినం అభరణాలను వివిధ వేడుకలకు మీ బడ్జెట్‌కు సరిపోయేలా కొనుగోలుచేసే అవకాశం ఉంటుందన్నారు. కర్నూలు షోరూంను పునఃప్రారంభించిన సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం పి అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏపీ, తెలంగాణ మార్కెటింగ్ హెడ్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తు కస్టమర్ల అభిరుచులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం తమ సంస్థ ప్రత్యేకత అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత, తనిఖీ, ఐజీఐ మరియు జిఐఏ ధృవీకరించిన వజ్రభరణాలు, బై బ్యాక్ గ్యారెంటి, బాధ్యతాయుతమైన సోర్సింగ్ మరియు న్యాయబద్ధమైన కార్మిక విధానాలు పాటించడం వంటి ఎన్నో పద్దతులు తమ సంస్థ నిబద్దతను నిర్ధారిస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, వన్ టీవి ఎండి మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ "షష్ట్యిపూర్తి" ప్రఖండ డివిజన్లలో "హిందూ ఆత్మీయ సమ్మేళనాలు"



**కర్నూలు విద్య, ఆగష్టు 11, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ స్థాపనా దినస్ సందర్భంగా ప్రతి లక్ష జనాభా కలిగిన ప్రఖండ డివిజన్ కేంద్రంగా " హిందూ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ దక్షిణా ంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య అన్నారు. ఆదివారం విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్నిగ్రామాల్లో నగరాల్లో అన్ని వీధుల్లో విశ్వహిందూ పరిషత్ సమితుల నిర్మాణం పూర్తిచేయాలన్న లక్ష్యాన్ని కార్యకర్తలు దీక్షతో దాదాపు లక్ష్యాన్ని చేరుకున్నారని అందరికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు మాట్లాడుతూ ఆగష్టు 16 నుంచి 31 వరకు ప్రఖండ కేంద్రాల్లో నిర్వహించబోయే హిందూ ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొనడానికి అయోద్య రాముడి అక్షతల వితరణలో పాల్గొన్న హిందూ బంధువులను అయోధ్యశ్రీరాముడి ఆలయానికి నిధి సమర్పన చేసిన వారిని, ప్రఖండలలో ఉన ్న ప్రముఖులను కుటుంబాలతో సహ ఆహ్వానించాలని మార్గదర్శనం చేశారు. జిల్లా అధ్యక్షులు మద్దిలేటి మాట్లాడుతూ ప్రఖండలలో నిర్వహించే స్థాపనాదివస్ సందర్భంగా హిందూ ఆత్మీయ సమ్మేళనాల్లో కార్యకర్తలందరు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కోశాధికారి సందడి మహేశ్వర్, రాష్ట్ర సేవా ప్రముఖ్, పిపి గురుమూర్తి, రాష్ట్ర కార్యాలయ సహాయక్ భూపాలాచారి, ధర్మప్రసార్ విభాగ్ టోలీ సభ్యులు నీలి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు సోమిశెట్టి సురేష్, జిల్లా కార్యదర్శి మాళింగ భానుప్రకాష్, ఈపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నక్షేత్రంలో భక్త జనసందోహం

**శ్రీశైలంప్రాజేక్టు, ఆగస్టు11, ప్రభాతవార్త :**



అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్త జనసందోహంతో రద్దితో క్యూలైన్లన్ని నిండిపోయాయి. భకు ్తలు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. శ్రీశైలం డ్యాం క్రస్ట్‌గేట్లు తేరవడంతో శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటు న్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారం అందజేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భకు ్తల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

# అందరి అదరాభిమానాలు చూరగొన్న మండల అభివృద్ధి అధికారి కవిరాజు

**- జెడ్పీటిసి పుల్యాల దివ్య**

**పగిడ్యాల, ఆగస్టు 11, ప్రభాతవార్త :**



అందరి ఆదరాభిమానాలు చూరగొన్న ఎంపిడిఓ కవిరాజు అనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎని ్నకల సంద్భంగా అనంతపుర జిల్లా ముదిగుబ్బ నుండి నంద్యాల జిల్లా పగిడ్యాల మండలానికి బదిలీ చేశారు. ఎన్నికల అనంతరం పగిడ్యాల నుండి అనంతపురం జిల్లా ముదిగుబ్బకు బదిలీపై వెళ్తున నేపథ్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అదివారం ఎంపిడిఓ కవిరాజుకు దుశ్శాలువాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఎంపిడిఓ కార్యాలయం సూపరింటెండెంటు నాగరాజు అధ ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 1వతేదీఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన కవిరాజు 6నెలలలో మండలంలో తమపరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేశారన్నారు. అనతికాలంలో అందరి ఆదరాభిమానాలు చూరగొన్న అభినందనీయుడన్నారు. ఎంతో బవిషత్తు ఉన్న అధికారి కవిరాజు రోల్డు మాడల్ అనీ ఆయన సేవలను కొనియాడారు. ఎంఈఓ పి.సుభాన్ మాట్లాడుతూ మండల అభివృద్ధి అధికారి కవిరాజు నీతి నిజాయితీ కలిగిన అధికారిఅన్నారు. అంకితభావంతో పనిచేయడంతోపాటు నిక్కచ్చిగా పనిచేసి మండలంలో తనదైన ముద్రవేశారన్నారు. గ్రూపు -1 ఉత్తీర్ణడైన ఆయన మండల అభివృద్ధి అధికారిగారావడం జరిగిందనీ అయినా ఇంకా పరీక్షలు రాస్తున్నారనీ ఉన్నత భవిషత్తు వుందనీ ఎన్నికల సందర ్భగా అందరి సహకారంతో ఏలాంటి ఇబ్బందులు లేకుండా విదులను నిర్వహించడం జరిగిందనీ ఎంఈఓ పి.సుభాన్ అన్నారు. శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం మాజీ జిల్లా కార్యదర్శి గుంపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పువ్వు పుట్టగనే పరిమళించు అన్నచందంగా విద్యార్థిదశనుంచి చురకైన విద్యార్థిగా రాణించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి నెట్‌సెట్ జెఆర్ఎఫ్ చేశారన్నారు. ఓపన్ క్యాటగిరిలో డిఎస్సీ ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయవృత్తి చేపట్టిన అయన గ్రూపు -1 ద్వారా ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వహిస్తునే కడప విశ్వవిద్యాలయంలోవిజయనగర సామ్రాజ్యం కట్టడాలపై పిహెచ్‌డి చేస్తున్నారనీ వెంకటేశ్వర్లు అన్నారు. పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో దుశ్శాలువాలువాతో సన్మానం చేశారు. అదేవిధంగా ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, ఎంఈఓ పి.సుభాన్, పాత్రికేయులు, పంచాయతీ కార్యదర్శి కోట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానంచేశారు. ఎంపిడిఓ కవిరాజు మాట్లాడుతూ 11సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసి, 2023లో గ్రూపు -1 ఉత్తీర్ణత సాధించడంతో ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టాననీ అనుభవంలేకపోయినా అనుభవం వున్న అధికారుల సహాయ సహకారాలతో అతితక్కువ కాలం పనిచేసినా ఎంతోతృప్తిపొందానన్నారు. పగిడ్యాల మండలాన్ని జీవితంలో మరిచిపోలేన్నారు. సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ కవిరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల సర్పంచ్ పెరుమాల శేషన్న, ఈఓఆర్‌డి నాగేంద్రయ్య, టైపిస్టు విజయ్, సంకిరేణిపల్లె పిఎస్ కోట్ల వెంకటేశ్వర్లు, పక్కీరయ్య, గంగాధర్, మహబూబ్‌బాష, సిద్దయ్య, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టమోటా పండ్ల మండిలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పత్తికొండ, ఆగస్టు 11, ప్రభాతవార్త**

పట్టణంలోని మార్కెట్‌యార్డులో టమోటా పండ్ల మండీలను ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ఆదివారం ప్రారంభించారు. మార్కెట్‌యార్డు కార్యదర్శి ఆర్ కార్లేలె, పిడబ్ల్యుఎస్ వ్యాపారవేత్త చిన్న నాగరాజు, రమేష్‌ల ఆద్వర్యంలో మండీలను ప్రారంభించారు. ఆదివారం నుండి రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకొచ్చి అమ్ముకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. మరిన్ని మండీలను కూడా త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. రైతులకు టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు పశ్చిమ ప్రాంత విద్యాభివృద్ధికి కృషి చేయండి

**- నారా లోకేష్‌ను కలిసిన లక్ష్మీకాంత్**



**పెద్దకడుబూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత విద్యాభివృద్ధికి కృషి చేయాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు పెద్దకడుబూరు మండలం బసలదొడ్డి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో సమగ్ర విద్యాభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరడం జరిగిందన్నారు. అలాగే రైతాంగానికి సాగు, తాగునీరు కల్పించాలని, వలసల నివారణకు ప్రత్యేకమైన కార్యచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. తవ ్వవిజ్ఞప్తిని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. పశ్చిమ ప్రాంత సమగ్ర విద్యాభివృద్ధికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని నారా లోకేష్‌కు అందచేశామన్నారు.

# వరబాధితులకు విరాళాలు సేకరణ

**వెలుగోడు, ఆగష్టు 11, ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని వాయినాడ్ జిల్లాలో సంభవించిన వరదల్లో మరణించిన కుటుంబాలను ఆదుకునేందుకు ఏపీ రైతు సంఘం అధ్వర ్యంలో ఆదివారం విరాళాలు సేకరించారు. ఈసందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సిఐటియు కార్యదర్శి రఫీ, రైతు సంఘం నాయకులు వీరన్నలు మాట్లాడుతూ వరదల్లో సర్వం కోల్పోయిన వారిని మానవతా దృక్పదంతో ఆదుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ప్రజల నుంచి, వ్యాపారా దుకాణాల నుంచి రూ.6642ల విరాళాలు సేకరించామని చెప్పారు. ఈకార్యక్రమంలో నాయకులు బాష, తదితరులు పాల్గొన్నారు.



# చినుకు పడితే ముందుకు సాగని ప్రయాణం...!

: కృష్ణనది తీరంలో మజార గ్రామాల ప్రజల జీవితాలు చిన్నబిన్నం
: విద్యుత్ సరైన రహదారులు లేక ఇబ్బందులు
: జానాల గూడెం, బలపాల తిప్ప, సిద్దేశ్వరం అభివృద్ధికి శ్రీకారం చుట్టేనా
: ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో రోడ్డుకు మోక్షం కలిగేనా
: 2కి.మీటర్ల రోడ్డు వేసి చేతులు దులుపుకున్న అధికార యంత్రాంగం

**ఆత్మకూరు, ఆగస్టు11, ప్రభాతవార్త:** ఈ రాష్ట్రానికి వెలుగు నిచ్చి ఎన్నో గ్రామాలు కృష్ణమ్మ వడిలో చేరి నేటికి సంవత్సరాలు గడిచిన కృష్ణతీరంలో నివశించే ప్రజల బ్రతుకులు నేటికి మారడం లేదని చెప్పవచ్చు. ఏదైన ఆపద వచ్చిన ఆనారోగ్యాలు బాగలేకపోయిన చివరకు ప్రాణాలు కోల్పోవాల్సిందే తప్పా ప్రాణాలను తగ్గించుకునే పరిస్థితి ఉందని చెప్పవచ్చు. కృష్ణనది తీరంలో ఆ మజార గ్రామాల ప్రజలు పడుతున్న ఆవస్థలు సరైన మౌళిక సదుపాయాలు లేక ముందుకు సాగని ప్రయాణంపై పాఠకులకు ప్రభాతవార్త ప్రత్యేక కథనం... రెండు రాష్ట్రల సరిహద్దులో కృష్ణనది తీరంలోని ఎన్నో సంవత్సరాలుగా వాన వచ్చిన, వరదలు వచ్చిన ఉన్న ఊరును వదిలి పెట్టలేక అక్కడే జీవనం కొనసాగిస్తూ ఏదో ఒక రోజు మాతలరాత మారదా అనే బావనతో ముందుకు వెళ్తున్న ప్రజానీకానికి నేటికి చీకటిలోనే జీవితాలు చిన్నబిన్నం అవుతున్నాయని చెప్పవచ్చు. ప్రభుత్వ అధికారులు, పాలకులు మారీన ఈ మజార గ్రామాల అభివృద్ధి నేటికి నోచుకోవడం లేదని చెప్పవచ్చు. జానాల గూడెం, బలపాల తిప్ప, సిద్దేశ్వరం గూడెలను కలుపుకోని గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధుల క్రింద సంగమేశ్వరం నుంచి జానాల గూడెం వరకు 7కి.మీటర్ల రహదారి పనులను కొనసాగించే విదంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నామకు వాస్తిగా తాత్కాలికంగా రోడ్డు మరమ్మత్తులు పనుల చేపట్టారే తప్పా చినుకు పడితే ప్రయాణం ముందుకు వెళ్లే పరిస్థితి లేదని చెప్పవచ్చు. రోడ్డు అంతా బురదమయంగా ఉండడంతో ఆటో వెళ్లిన, ద్విచక్ర వాహనం వెళ్లిన ఆ రహదారి మార్గంలో ఆ మజరా గ్రామాల ప్రజలు నరకం అనుభవించాల్సిందేనని చెప్పవచ్చు. ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో 2కి.మీటర్ల దూరం వరకు రహదారి పనులు చేపట్టి బిల్లులు రాలేదని నేపంతో ఆ పనులను వదిలి పెట్టారు. నేటికి ఆ పనులు 7 సంవత్సరాలు కావస్తున్నప్పటికి పట్టించుకునే నాదేడు కరవైయారని చెప్పవచ్చు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు మీ కష్టాలు తీరుస్తారా తప్పా విద్యుత్ అందించడంలో ఆచరణ శూన్యంగా మారిందని చెప్పవచ్చు. ఏది ఏమైన్నప్పటికి మజార గ్రామాలలో అందకారంలో జీవనం కొసాగిస్తున్న ప్రజలకు ఇప్పటికైన విద్యుత్, రహదారులు, మౌళిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కృష్ణతీర ప్రజలు వాపోతున్నారు.





# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కర్నూలు మున్సిపల్, ఆగస్టు 11, ప్రభాతవార్తః** తుంగభద్ర నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ పివి రామలింగేశ్వర్ కోరారు. ఆదివారం నగర పాలక అధికారులు, సచివాలయ సిబ్బందితో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, నది లోతట్టు పరిసర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అదేశించారు. ఆదివారం రాత్రికి నీటి ఉధృతి పెరిగే అవకాశం ఉందని ఈవిషయం ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటకలో షిమెగా వర్షాల కారణంగా హోస్పెట్‌లోని తుంగభద్ర జలాశయానికి భారీగా వరద నీరు చేరిందని, దీంతో డ్యామ్ చైన్ లింక్ తెగి 19వ గేటు శనివారం రాత్రి గల్లంతు అయిందన్నారు. ఇప్పటికే లక్షకు పైగా క్యూసెక్కుల నీరు వృధాగా నదిలో ప్రవహిస్తుందని, దాదాపు 60 టిఎంసిల నీరు వృధాగా నదిలో ప్రవహించనుందని తుంగభద్ర నది పరిసర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరు కోరారు.

# బాలమ్మ మృతికి మాజీ సర్పంచ్



**బనగానపల్లెరూరల్, ఆగస్టు11, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని సంజామల మండలం ఆకుమల్ల గ్రామానికి చెందిన జక్కం శ్రీనాథరెడ్డి మాతృమూర్తి జక్కం బాలమ్మ(98) అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆదివారం ఉదయం ఆకుమల్ల గ్రామానికి వెళ్లి బాలమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శిథిలవ్యవస్థకు చేరుకున్న ఆత్మకూరు ఎస్సీ కాంప్లెక్స్

: భవనాలు అద్దెకు తీసుకున్న వారు మృతి చెందిన రూములు వారికే ఉన్నట్లు అధికారుల లెక్కలు
: సంవత్సరాలు గతించిన కొత్తవారికి అవకాశం ఇవ్వరు
: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో నిరుద్యోగ యువకులకు అవకాశం దక్కేనా
: స్వలాబాల కోసం అధికారులను, పాలకులను పక్కదారి పట్టిస్తున్న అజ్ఞాత వ్యక్తులు




**ఆత్మకూరు, ఆగస్టు11, ప్రభాతవార్త:** సంవత్సరాలు గతించిన సొంత భవనాలు మావే అనే బావనతో ఉంటూ బినామీల పర్వంలో ఎస్సీ కాంప్లెక్స్‌ల భవనాలను అద్దెకు తీసుకోని ఎద్దెచ్చగా కొందరు అజ్ఞాత వ్యక్తులు వాటి సొమ్మును స్వహా చేసే విదంగా పన్నగాలు పనుతున్నారని చెప్పవచ్చు. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో ఎస్సీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో గతంలో కాంప్లెక్స్‌ను పాతబస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేశారు. నేటికి సంవత్సరాలు గతించడంతో ఆ భవనాలు శిథిలవ్యవస్థకు చేరుకున్నాయని చెప్పవచ్చు. కార్పోరేషన్ అధికారులకు ఒక లెక్క ఇక్కడా బాడుగలు తీసుకుంటున్న బినామీల మరో లెక్క ఉందని చెప్పవచ్చు. గతంలో మున్సిపాలిటి షాప్‌లో బాడుగలు తీసుకునేందుకు కక్కుర్తి పడి జోబులు నింపుకున్న కొందరు వ్యక్తులు మళ్లీ ఎస్సీ కాంప్లెక్సు అడుగు పెట్టి మృతి చెందిన కుటుంబాలకు ఆ కాంప్లెక్సు వివరాలను బయటికి పోకకుండా కొందరి స్వలాబాల కోసం ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారికి అద్దెలకు ఇవ్వడం విశేషం. ప్రస్తుతం మార్కెట్‌ను వ్యాపార రంగం చేసుకుంటున్న నేపథ్యంలో ఎస్సీలలో ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయం అందరికి తెలసిందే. కనీసం ఐదు సంవత్సరాలకు ఒక సారి వేలంపాట నిర్వహించి ప్రభుత్వ భవనాలు కేటాయంపు చేయాల్సి ఉంటుంది. అయితే కేవలం కార్పోరేషన్ అధికారుల లెక్కలు కాగితాలకే పరిమితమైయాయని చెప్పవచ్చు. సంవత్సరాలు గతించిన ఎస్సీ కాంపెక్సులో బినామీల పర్వంలో అద్దె భవనాల చెల్లింపులు కొనసాగుతున్నాయి. మార్కెట్ ధర ఒక షాప్‌కు రూ.7వేల నుంచి రూ.10వేలు వసూలు చేస్తున్నట్లు మరో సమాచారం. శిథిలవ్యవస్థలో చేరుకున్న ఈ భవనంపై ఎస్సీ కార్పోరేషన్ అధికారులు, స్థానిక ఎంఎల్ఏ ప్రత్యేక చొరవ తీసుకోని నూతన కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొందరు డిమాండ్ చేశారు. గతంలో ఈ కాంప్లెక్సు నిర్మాణం చేపట్టేందుకు రూ.40లక్షలు నిధులు మంజూరైన్నట్లు స్థానిక ప్రజలు చర్చించుకోవడం విశేషం. ఇప్పటికైన శిథిలవ్యవస్థలో ఉన్న ఈ ఎస్సీ కాంప్లెక్సులో ఉన్న బినామీలను తొలగించి ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి జిల్లా అధికారులు, స్థానిక ఎంఎల్ఏ ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# గుండెజబ్బును ప్రాథమిక దశలోనే గుర్తించాలి



**గోనెగండ్ల ఆగస్టు 11 ప్రభాతవార్త**

ప్రస్తుతం గుండెజబ్బు చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరికి సోకే జబ్బు అని దీన్ని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవాలని గుండెవైద్యనిపుణులు రామ పకిరా అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎస్ఎస్ఎం దంతవైద్యశాల ఆధ్వర్యంలో శ్రీచక్ర హస్పటల్ వైద్యులు ఉచిత వైద్యశిభిరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోగులకు కంటివైద్య పరీక్షలు, గుండెకు సంబందించిన 2డీఈకో, ఈసీజీ, రక్తపరీక్షలు, దంతపరీక్షలు ఉచితంగా చేశారు. మందులు కూడా ఉచితంగా అందజేశారు. ఎన్టీఆర్ వైద్యసేవలతో ఉచితంగా గుండె శస్త్ర చికిత్సలు చేయబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గౌతమ్, రెహమాన్‌పటేల్, ఆర్ఎంపీల సంఘం రాష్ట్ర నాయకులు ఉస్మాన్‌మియ్య, నాగేశ్వరరెడ్డి, కయ్యూమ్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ మన్సూర్, రాళ్లదొడ్డి షేక్షావలి, వెంకటేశ్వర్లు, మదు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్వతి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**హోలహర్వి, ఆగస్టు11, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గంలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్న మోడల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న పార్వతి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని సంగొళి రాయనసేన తాలూకా అధ్యక్షుడు పరసల ఉమేష్, కార్యదర్శి మంజునాథ్ డిమాండ్ చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. రోజురోజుకు విద్యార్థినీలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని పార్వతిది హత్యనా లేక ఆత్మహత్య అనేది పోలీసులు విచారణ చేయాలన్నారు. పార్వతి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థిని పార్వతి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.




# పేకాట రాయుళ్ల అరెస్టు

**ప్యాపిలి ఆగస్టు 11ప్రభాతవార్త:** మండలంలోని రాచర్ల పోలీసు స్టేషన్ పరిధిలోని గుట్టలపల్లె సమీపంలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద చెట్ల వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి తెలిపారు. పేకాట ఆడుతున్నారనివచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. దాడులలో పేకాట నిర్వహిస్తున్న యాడికి చెందిన తిరుపతయ్య, పేకాట ఆడుతున్న డోన్ కు చెందిన షేక్ మౌలాలి, ఉడుములపాడుకు చెందిన దూదేకుల బాబు, ఓబుళాపురంకు చెందిన మౌలాలి, వెంకటనాయిని పల్లేకు చెందిన కొమ్ము రాము, జొన్నగిరికి చెందిన షేక్ మౌలాలి అనే వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుండి 89,500 వేల రూపాయల నగదు, మూడు బైక్ లు, 25 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ దాడులలో రాచర్ల ఎస్సై చంద్రమోహన్, జలదుర్గం ఎస్సై విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు..

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

-అనారోగ్యంతో మరణించిన మిత్రుని కుటుంబానికి రూ.41వేలు ఆర్థికసహాయం..



**వెల్దుర్తి, ఆగస్టు11, ప్రభాతవార్త**

ఎవరికెవరు అన్న ప్రస్తుత సమాజంలో కలిసి చదువుకున్న మిత్రుడు అకాలమరణం చెందితే అతని కుటుంబసభ్యులకు మీకు అండగా మేము ఉన్నామని వెల్దుర్తికి చెందిన 1994-95వ బ్యాచ్ పదోతరగతి పూర్వపు విద్యార్థులు ఆర్థిక చేయూతను అందించారు. ఇటీవల వెల్దుర్తికి చెందిన చల్లాప్రసాద్ అనారోగ్యంతో అకాలమృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న పూర్వపువిద్యార్థులు స్పందించి ఆదివారం ఆ మిత్రుని ఇంటికి చేరుకొని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. తమ వంతుగా వారు రూ.41 వేల రుపాయలను మిత్రులంతా కలిసి ఆర్థికసహాయంగా అందించారు. మున్ముందు ఏ సమస్య వచ్చిన ఈ మిత్రులు ఉన్నారని మరువ వద్దమ్మా అంటూ భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో ఆదుకున్న ఈ మిత్రబృందానికి పలువురు అభినందించారు.

# బయో మందులు విక్రయిస్తే చర్యలు

- ఏఓ శివశంకర్

**హోలహర్వి, ఆగస్టు11, ప్రభాతవార్త;** ఫర్టిలైజర షాపుల్లో బయో పురుగుల మందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఏఓ శివశంకర్ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి, మిరప తదితర పంటలను రైతులు సాగుచేశారన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండి పంటల సాగులో రైతులకు సలహాలు, సూచనలు తెలియజేయాలని ఆదేశించారు. అలాగే ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలను ఈ క్రాప్ నమోదు చేయాలని సూచించారు. గూళ్యం, చింతకుంట, బల్లూరు గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపుల్లో బయో పురుగుల మందులు విక్రయిస్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. విచారణ చేసి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పనిసర్దుబాటు నుండి మినహాయింపు ఇవ్వాలి : ఎస్టీయు




**కర్నూలు విద్య, ఆగస్టు 11, ప్రభాతవార్తః**

2024-25 విద్యాసంవత్సరానికి ప్రభుత్వం చేపట్టదలచిన పనిసర్దుబాటు నుండి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు ముఖ్య నాయకుల సమావేశం శేఖర్ అధ్యక్షత జరిగింది. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత్సరానికి విద్యాప్రవేశాలు గణనీయంగా పెరగడం వల్ల గత మూడు నెలల నుండి ఉపాధ్యాయులు పదవీ విరమణలు చేస్తుండడం వల్ల అయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఏర్పడడం చేత ప్రభుత్వం పని సర్దుబాటు ప్రక్రియను చేపట్టబోతుందని తెలిపారు. ఈపనిసర్దుబాటు ప్రక్రియన జీఓ 117 ప్రకారం కాకుండా జీఓ 53కు అనుగుణంగా జరగాలని జూనియర్‌ని గుర్తించే విషయంలో క్యాడర్, సీనియార్టిని తప్పకుండా పాటించాలని, వితంతువు, అవివాహిత, చట్టబద్ధంగా విడిపోయిన మహిళలకు, భార్యభర్తలకు డివిజన్‌స్థాయిలో ఏవిధంగా మినహాయింపు ఇచ్చారో అదేవిధంగా దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులు, ఓపెన్ హార్ట్ సర్జరీ, ఊపిరితిత్తులు, డయాలసిస్, మానసిక వికలాంగులు కలిగిన తల్లిదండ్రులకు, 75 శాతం అంగవైకల్యం, దృష్టిలోపం కలిగిన ఉపాధ్యాయులకు, 60 సంవత్సరాలు నిండిన ఉపాధ్యాయులకు ఈపని సర్దుబాటు ప్రక్రియ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కామ్రేడ్ బాలన్న సేవలు మరువలేనివి..

**తుగ్గలి, ఆగస్టు 11, ప్రభాతవార్త**

కామ్రేడ్ ఏకాశి బాలన్న ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు నబీరసూల్, మండల కార్యదర్శి సుల్తాన్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఏకాశి చిన్న బాలన్న ప్రథమ వర్థంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలన్న సిపిఐ పార్టీలో ఎన్నో ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు ఎంతో మేలు చేశారని కొనియాడారు. రాంపల్లి గ్రామంలో ఆయన పోరాటం ఫలితంగా ఐదుఎకరాల ఇళ్ల ప్లాట్లు పేదలకు ఇప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మాజీ జడ్‌పిటిసి బత్తిన వెంకట్రాముడు, మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, సిపిఐ కార్యకర్తలు నాగరాజు, చదువుల కాశి, వీరయ్య, మాబు, పీరా, ఫోటో వెంకటేష్, సూరారెడ్డి, టైలర్ లాలెన్న తదితరులున్నారు.



# నంద్యాల ఎంపీడీఓగా సుగుణశ్రీ బాధ్యతల స్వీకరణ



**నంద్యాల టెక్కె, 11 ఆగష్టు, ప్రభాతవార్త:** నంద్యాల ఎంపీడీగా ఎస్.సుగుణశ్రీ ఆదివారం ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో నంద్యాల ఎంపీడీఓగా పనిచేసిన సుగుణశ్రీ ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై వెళ్లారు. ఎన్నికల అనంతరం తిరిగి నంద్యాల ఎంపీడీఓగా అధికారులు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓను ఎంపీడీఓ కార్యాలయం, గ్రామీణ ఉపాధిహామీ పథకం ఈఓఆర్‌డీ, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ రూ.9 వేలకు పెంచాలి

**ఆదోనిలీగల్, ఆగస్టు11, ప్రభాతవార్త;** దేశం, రాష్ట్రంలో ఉన్న రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ రూ.9 వేలకు పెంచాలని ఏపీఎసఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి ఎస్.గోపాల్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 75 లక్షల మంది ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పెన్షనర్లు ఉంటే వారిలో 35 లక్షల మందికి రూ.1000 కూడా పెన్షన్ అందడం లేదన్నారు. కాబట్టి వారికి కనీసం రూ.9 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత భార్యతో కలిసి ప్రయాణించేందుకు రైల్వే రాయితీ ఇవ్వాలని, వారికి వైద్య సదుపాయం కల్పించాలన్నారు. నిత్యావసర వస్తువులను సరసమైన ధరలో ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం

20 ఏళ్ల తరువాత గోనెగండ్ల ఉన్నత పాఠశాలలో కలయిక



**గోనెగండ్ల ఆగస్టు 11 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003-2004లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరిగింది. ఇరవై ఏళ్ల తరువాత కలవడంతో కొందరు ఉద్వేగానికి లోనయ్యారు. నాటి ఉపాధ్యాయులను ఆత్మీయంగా కలుసుకొని మనస్ఫూర్తిగా వారికి గౌరవించారు. ఇరవైఏళ్ల క్రితం పాఠశాలలో చదువుకున్నారు. ఉన్నత చదువుల కోసం విడిపోయారు. తరువాత ఉద్యోగాలు, సంసారజీవితంలో ఏళ్ల గడిచిపోయాయి. నేడు ఆత్మీయ సమ్మేళనంతో ఆనందం, ఆత్మీయ పలకరింపులతో సందడి చేశారు. ఇరవై ఏళ్ల తరువాత విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకే వేదిక పై కలిశారు. అలనాటి ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, అన్వర్, రాఘవరెడ్డి, జ్యోతి, విష్ణువర్ధన్‌రెడ్డి, క్రిష్ణయ్య, మహబుబ్ భాషా, విజయకుమారి, బేగం, ఉసేన్‌పీర, నారాయణ, అబ్దుల్‌ఖాదర్, హాజరయ్యారు. ఉపాధ్యాయులను శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అటపాటలతో ఉల్లాసంగా గడిపారు. తమను గుర్తు పెట్టుకొని సన్మానించిన మా శిష్యులను మరిచిపోలేమని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు కిరణ్‌కుమార్, భరత్‌కుమార్, రంగస్వామినాయుడు, ఫరూక్‌భాషా, బీ, వరలక్ష్మి, గాయిత్రి, షమామున్ని, అన్వర్, రజినీ పాల్గొన్నారు.

# నదితీర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ



**ఆదోని, ఆగస్టు 11, ప్రభాతవార్త :**

నదితీర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్‌కలెక్టర్ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. ఆదివారం డివిజన్‌లోని కౌతాళం మండలం మేలిగనూరు, కుంబళనూరు నదితీర ప్రాంతాలను ఆయన పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద నీటి ప్రవాహంకు హోస్పేట్‌లోని తుంగభద్ర ప్రాజెక్టు 19వ గేటు కొట్టుకుపోవడం ద్వారా 90వేల క్యూసెక్కుల నుండి లక్ష క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం ద్వారా ఆదోని డివిజన్‌లో నదితీర ప్రాంతంలో ఉన్న కౌతాం, కోసిగి, నందవరం మండలాల్లో నదితీర ప్రాంతాలకు భారీగా నీరు వస్తుందన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం తహశీల్దార్ మల్లికార్జున, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం రిజర్వాయర్‌లో చేపలవేటకు వెళ్లి గల్లంతైన.. బండారు శేషన్న



: నీటిలోగల్లంతైనట్లు తెలియడంతో కన్నీరుమున్నీరైన కుటుంబసభ్యులు
: శేషన్ననీటిలో గల్లంతవ్వడంతో కాలనీలోఅలుముకున్న విషాదచాయలు
: ఇంజన్‌బోటుతో గాలింపు చర్యలు చేపట్టిన ముచ్చుమర్రి ఎస్‌ఐ గంగయ్య

**పగిడ్యాల, ఆగస్టు 11,ప్రభాతవార్త**

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల కర్నూలు జిల్లా పగిడ్యాల మండలం, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లె మండలం కర్నూలు మండలపరిధిలో 50 గ్రామాలు దాదాపు 80000 జనాభా, 54807 ఎకరాలు నీటిముంపునకు గురికావడంతో 50 గ్రామాల ప్రజలు నిర్వాసితులయ్యారు. అరకొర పొలం వున్నందున 1981లో శ్రీశైలం రిజర్వాయర్ సమీపంలో గ్రామాలను పున:నిర్మాణం చేపట్టారు. కొందరు సుధూర ప్రాంతాలకు వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఉన్న కొంత పొలంపై ఆధారపడుతూ జీవిస్తుండగా ఏమి ఆధారంలేని కొంతమంది శ్రీశైలం రిజర్వాయర్‌ను నమ్ముకుని కులమతాలకు అతీతంగా చేపలు పట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం రిజర్వాయర్‌లో చేపలువేటకు వెళ్లి గల్లంతైన సంఘటనలు కొకొల్లలు. అయినా శ్రీశైలం రిజర్వాయర్ పై ఆదారపడి జీవనయానం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌కుచెందిన బండారు శేషన్న (65) గత 30సంవత్సరాలుగా శ్రీశైలం రిజర్వాయర్ లో చేపలవేటాడుతూ వచ్చిన ఆదాయంతో జీవనం సాగిస్తువ న స్తు న్నా రు . అయితే రోజుమాదిరిగా ఆదివారం ఉదయం పుట్టితో ఒక్కడు శ్రీశైలం రిజర్వాయర్‌లో చేపలవేటకు వెళ్లారు. విపరీతంగా అలలు రావడంతో పుట్టీ బొల్లాపడింది. సమీపంలో ఉన్న తుమ్మ చెట్లదగ్గరకు ఈదుకుంటూ వచ్చేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో పాల భరత్, బండారు రవికుమార్, విజయ్, జంగాల శివలు పుట్టిమునిన దృశ్యం చూసి కాపాడేందుకు పుట్టీలు ఏమైనా ఉన్నాయాఅనీ చుట్టుపక్కల చూశారు. లేకపోవడంతో సమీపంలో ఉన్న ఇంజన్ బోటు దగ్గరకువెళ్లారు. అయితే ఇంజన్ బోటు ఇంజన్ స్టార్ట్‌చేయడానికి హ్యాడిల్ లేకపోవడంతో తప్పని పరిస్థితిలో శ్రీశైలం రిజర్వాయర్‌లో ఈదు కుంటూ శేషన్నను కాపాడేందుకు ప్రయత్నించారు అయితే అప్పటికే నీటిలో శేషన్న గల్లంతుకావడంతో నిరాశతో వెనుతిరిగారు. శ్రీశైలం రిజర్వాయర్‌తో చేపలవేటకు పుట్టిలతో ఇద్దరు తప్పనిసరిగావెళ్తారు అయితే బండారు శేషన్న మాత్రం ఒక్కడే పుట్టితో వెళ్లి సాలువలవేసి మరసటిరోజు చేపలవేటాడుతూజీవనం సాగించేవారనీ స్థానికులు తెలిపారు. పుట్టినీటమునిగినా కొద్దిసేపు అనంతరం పుట్టిని పట్టుకుని వుంటే బండారు శేషన్న బతికేవాడనీ, పుట్టిమునిగిన వెంటనే వడ్డుకు చేరుకునేందుకు ఈదుకుంటూ రావడంవల్లే ఊపిరిఆడక మునిగిపోయాడు. రిజర్వాయర్‌లో మునిగిపోయిన పుట్టి గాలికివడ్డుకు చేరుకుందనీ పుట్టిని పట్టుకుని వుంటే బతికిపోయేవాడనీ పలువురు బండారు శేషన్న మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. బండారు శేషన్న శ్రీశైలం రిజర్వాయర్‌లో పుట్టిమునికి గల్లంతు అయిన సమాచారం తెలియంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. బండారు శేషన్నకు భార్య శేషమ్మ, కుమారుడు హేమాంబరుడు, ఇద్దరు కుతుళ్లు ఉన్నారు. సమాచారంతెలియడంతో ముచ్చుమర్రి ఎస్‌ఐ గంగయ్య తమ పోలీస్ సిబ్బందితోపాటు స్థానికుల సహకారంతో ఇంజన్‌బోటు ద్వారా శ్రీశైలం రిజర్వాయర్‌లో గాలింపు చర్యలు చేపట్టారు. రెండు దఫాలు గాలించినా అచూకి తెలియలేదు. సోమవారం ఉదయం కల్లా బండారు శేషన్న శవం లభ్యం కావచ్చని స్థానికులు తెలిపారు.

# బాల్కొండ హాల్ రేకుల షెడ్డు వివాదం.. మళ్లి తెరపైకి..!

: నాల్గు సెంట్ల ప్రభుత్వం స్థలంలో రేకుల షెడ్డు
: పోలీసుల రంగ ప్రవేషము
: సిఐ కమీషనరు మద్య వాగ్వివాదం?



**నంద్యాల, అగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి :**

నంద్యాల మున్సుపాల్టిలో రోజు ఒక వివాదము తెర మీదకు వస్తునే ఉంది నంద్యాలలో ప్రభుత్వం స్థలాలు కబ్జా, అక్రమించుకోవడము పరిపాటిగా మారాయి. గత ప్రభుత్వం హాయంలో అవి సర్వసాదారణముగా మారాయి. అయితే ఇటివల అవి ఒక్కొక్కటి బయటకు వస్తుండము వివాదాలుగా మారుతున్నారు. అలాంటి సంఘటన అదివారము బాల్కొండ హాల్ వద్ద చోటు చేసుకుంది. వివరాలోకి వెల్లితే నంద్యాల మున్సుపాల్టి పరిదిలో బాల్కొండ హాల్ వద్ద 4 సెంట్ల ప్రభుత్వం స్థలము ఉండేది. దానికి గత ప్రభుత్వం హయాంలో ఓ వైసిపి నేత హామీతో రేకులు షెడ్డు నిర్మాణము చేపట్టారు. అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో షెడ్డు విషయం తెరపైకి రావడము జరిగింది. అయితే అ సమయం లో మున్సుపల అదికారులకు షెడ్డు వేసిన వ్యక్తి మద్య స్వల్ప వాగ్వివాదము జరిగింది. నాడు మద్యవర్థులు రంగ ప్రవేషము చేయడము అ సమయంలో విషయం కాస్త సద్దుమనిగింది. అయితే తిరిగి అదివారము షెడ్డును తొలగించాలని మున్సుపల్ అదికారులు అక్కడికి చేరుకున్నారు. అక్కడి మళ్లి అదికారులకు అక్రమణదారునికి మద్య వాగ్వివివాదము చోటు చేసుకుంది. దీనితో పోలీసులు రంగ ప్రవేషము చేశారు. దీనితో మున్సుపల్ అదికారులు షెడ్డును తొలగించడానికి సిద్దం కాగా దాదాపు 3గంటల పాటు అక్కడ ఉధృక్తత వాతావరణము నెలకొన్నట్లు తెలుస్తోంది. షెడ్డు విషయంపై మున్సుపల్ అదికారులకు, సిఐకి మద్య మాటల యుద్ధం జరిగినట్లు సమాచారము ఇదంతా ఒక నేతల వెనుక ఉండి నడిపిస్తున్నట్లు సమాచారము నంద్యాలలో ఏ ప్రభుత ్వం వచ్చిన అక్రమణమలు కబ్జాలు పరిపాటిగా మారాయని ప్రజలు అంటున్నారు. మొత ్తం మీద షెడ్డుపంచాయితీ సోమవారానికి వాదయిదా పడినట్టు సమాచారము చూద్దాం. నేడు ఏమి జరుగుతోంది?



## సహకార సమరానికి..
# సమర శంఖం..!

- ఏడేళ్ల నిశబ్దానికి మోగిన గంట..
- సొసైటీ సంఘాలపై కసరత్తు..
- ఎన్నికల ప్రక్రియ జరిపేందుకు సిద్ధం..
- ఉమ్మడి జిల్లాలో ఉన్న వ్యవసాయ సహకార సంఘాలకు చైర్మన్లు..
- ఉమ్మడి కర్నూలు జిల్లా పరంగానే డీసీసీబి చైర్మన్ ఎన్నిక..

**కోసిగి, ఆగస్టు 11, ప్రభాతవార్త**

"ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) సమరానికి రాష్ట్ర ప్రభుత్వం శంఖం పూరించింది.. రైతులకు అవసర మైనసమయంలో ఇతోధికంగా రుణాలు మంజూరు చేస్తూ, వారికి అన్ని విషయాల్లో అండగా ఉంటున్న సహకార సొసైటీలకు ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది.. దీనికి సంబందించి ఇప్పటికే అధికారులు సొసైటీలలోని రైతులకు చెందిన ఓటర్లజాబితాను తయారు చేసే పనిలో నిమగ్నమవ్వగా మరో నెల రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశమున్నట్లు సమాచారం".. సహకార సంఘాల ఎని ్నకలకు ప్రభుత్వం అడుగులేస్తోంది.. ప్రస్తుతం ప్రభుత్వాధికారుల ఆధ్వర్యంలోని వన్‌మెన్ కమిటీ ఈ సహకార సంఘాల పాలన బాధ్యతలను చూసుకుంటోంది.. ఈ వన్‌మెన్ కమిటీ పదవీకాలం డిసెంబరు వరకు ఉంది.. ఇక జిల్లాల విభజన జరిగినప్పటికీ ఈ ఎన్నికలు మాత్రం ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగానే జరగబోతున్నాయి.. ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబందించి సుమారు 255 సహకార పరపతి సంఘాలు ఉన్నట్లు, వీటికి సంబందించి డైరెక్టర్లు, డీసీసీబి చైర్మన్లను వీరంతాకలిసి పరోక్ష పద్దతిలో ఎన్నుకోబోతున్నారు..

**ఏడేళ్ల నిరీక్షణకు తెర:**
ప్రతి ఐదేండ్లకొక సారి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది.. అయితే గడిచిన ఏడు సంవత్సరాలుగా రాష్ట్రంలో, జిల్లాలో ఉన్న ఏ సొసైటికి ఎని ్నకలు జరగలేదు. గతంలో 2013వ సంవత్సరంలో ఒకసారి ఎన్నికలు జరగగా, ఆ చైర్మన్లు, సభ్యుల పదవీ కాలం 2018 జనవరి నాటికి ముగిసింది.. తదినాంతరం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు సార్లు అంటే ఆరు నెలల కొకసారి ఆ సొసైటీలకు పదవీకాలాన్ని పొడిగించారు..ఆ తరువాత ప్రభుత్వం మారడంతో, వైసీపీ ప్రభుత్వం అస్సలు ఈ సంఘాల ఎని ్నకలపై కన్నెత్తి చూడలేదు.. ఎని ్నకలు నిర్వహించాలని అనేక మంది కోర్టులల్లో పిటిషన్‌లు కూడా వేసారు.. అయినా ప్రభుత్వం లెక్కచేయలేదు.. ఈ నేపథ్యంలోనే ఇటీవల ప్రభుత్వం మారడంతో జూన్ 29నరాష్ట్రంలోని అన్ని సహకార సొసైటీల పాలనకు సింగిల్‌మెన్ కమిటీ పరిధిలోకి తీసుకొస్తూ కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది..

**సొసైటీ ఎని ్నకలపై కదలికలు:**
సుమారు ఏడు సంవత్సరాల పాటు నిద్రాణావస్థలో ఉన్న వ్యవసాయ సహకార సంఘాలకు మళ్లీ ఊపిరి పోసేందుకు నూతన ప్రభుత్వం ఎని ్నకలకు సన్నద్ధమవుతున్నట్లు స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది.. ఇటీవలే అన్ని జిల్లాలకు సహకార అధికారులకు(డీసీవో) లకు ఓటర ్ల జాబితా రూపొందించాల్సిందిగా ఆదేశాలిచ్చినట్లు తెలిసింది.. ఈ నేపథ్యంలోనే కర్నూలు జిల్లా సహకార అధికారి కూడాజిల్లాలోని అన్ని కో-ఆపరేటివ్ సొసైటీ సీఈవో(సొసైటీ సెక్రటరి)లకు ఓటర్ల జాబితా తయారీ, అనుసరించాల్సిన విధానాలనుపేర్కొంటూ ఒక జీవోను కూడా ఇచ్చారు.. దాని ప్రకారం ప్రతి సహకార సంఘానికి 13 మందిని, వారిలో ఓసీ 7 స్థానాలు, బీసీలకు2, ఎస్‌సి-1, ఎస్టీ-1, ఒక ఓసీ మహిళను ఎను ్నకోవాల్సి ఉంటుంది..ఇక సంఘ వ్యవహార పరిధిలో వ్యవసాయ భూమి కలిగి ఉండిరూ.300లు నగదు వాటాను చెల్లించిన వారే ఓటు హక్కుకు అర్హులుగా నిర్ణయించింది.. ఎని ్నకల ప్రకటన తేదీ నాటికి ముందు 12నెలల కాలంలో రూ.10వేలు కనీస వ్యాపారం నిర్వహించినా, రుణం తీసుకోని సభ్యుడు సైతం ఓటింగ్‌కు అర్హుడే..

**ఉమ్మడి జిల్లా పరిధిలోనే డీసీసీబి చైర్మన్ ఎని ్నక:** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలోని డీసీసీబీ(డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు)జిల్లా సహకార కేంద్ర బ్యాంకుచైర్మన్ ఎని ్నక జరగనుంది.. జిల్లాల విభజన తర్వాత 26 జిల్లాలు ఏర్పడినప్పటికి నాబార్డు పాత జిల్లాల ప్రాతిపదికనే ఎని ్నకలునిర్వహించాలని స్పష్టం చేసిందని ఉన్నతాధికారులు తెలుపుతున్నారు..ఇందులో భాగంగానే జిల్లా డీసీసీబి చైర్మన్ ఎన్నిక ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో జరగనుంది..

**సొసైటి ఎని ్నకలకు ఏర్పాట్లు ముమ్మరం:** కర్నూలు జిల్లాలో ప్రస్తుతం ఓటర్ల జాబితాను రూపొందించి సభ్యుల కేవైసీ చెక్ చేస్తున్నారు.. అన్ని కచ్చితంగా ఉంటేనే ఓటుహక్కు ఉంటుంది.. ఎని ్నకల నోటిఫికేషన్ విడుదలైతే ఆ విధానం మొత్తం పూర్తి అవడానికి దాదాపు 30 నుంచి 45 రోజుల సమయంపడుతుంది.. ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తే ఉమ్మడి జిల్లా ప్రాతిపదికనే ఎని ్నకలు జరిపేందుకు ముమ్మర ఏర్పాట్లు చేసారు.. ప్రస్తుతం వన్‌మెన్ కమిటీ ఆధ్వర్యంలోనే ఎన్నికల నిర్వహణ ఉంటున ్నట్లు సంబందిత అధికారులు తెలుపుతున్నారు..

# నిండుకుండలా కెసి.. పొంచి ఉన్న ప్రమాదం



: కట్ అయిన రక్షణ గోడ,
: అదమరిస్తే అనంత లోకాలకే
: కెసి కెనాల్ అదికారుల నిర్లక్ష్యానికి ఎవరు బలి అవుతారో?

**నంద్యాల, అగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి**

వరుణ దేవుడు కనికరించడముతో వర్షాలు అసంపూర్తిగా పడటము ప్రాజెక్టుఉలు నిండటముతో ఖరీఫ్‌లో రైతులను అదుకోవడానికి నీటికి దిగువకు విడుదల చేశారు దానికి రైతులు అనంద హోలాల మద్య ఏరువాకను సాగిస్తున్నారు. నీటికిదిగువకు విడుదల చేయడము వరకు బాగనే ఉంది కాని కెసి కాలువలు అక్కడక్క పూర్తిగా దెబ్బ తినడముతో నీరు చాల ఖచోట్ల వృదా పోతున్నంది. దీనికి తోడు నంద్యాల జిల్లాలో చాలా వద్ద ప్రదాన కాలువ వద్ద పాడై పోవడము జరిగింది. దీనితో కెసి అకట్టు వెంట ప్రమాదము పొంచి ఉందని రైతులు అంటున్నారు. గత ఏడాది వర్షాలు అనుకూలించక పోవడముతో రైతులు కెసి కాలువను చాలా ద్వంసము చేశారు అలాగే చాలా చోట్ల వంతెనలు పడి పోవడము జరిగింది. అందులో బాంగా బండి అత్మకూరుమండలంలోని ఈర్నపాడు గ్రామ సమీపములో ప్రదాన కాలువ కెసిలో 10అడుగు వరకు నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. అక్కడ ఉన్న కల్వర్డుకు రెండు వైపులు రక్షణ గోడను నిర్మాంచారు. ఇటీవల రక్షణ గోడ సగము వరకు కట్ అయింది. ఇది కట్ అయిన సంవత్సరాలు గడుస్తున్న దానికి పట్టించుకోలేదు. దీనితో అక్కడ ప్రమాదము పొంచి ఉంది. అ రహాదారిలో నిత్యము వందలాది వాహనాలు, తిరుగు తుంటాయి అలాగే నిత్యము రైతులు తిరుగు తుంటారు. కాని కెసి అదికారులు ఇటు వైపు తొంగి చూసిన డాకనాలు లేదు. ఇంత వరకు కెసి 10అడుగుల వరకు నీరు ప్రవహించిన డాకనాలు లేదు. కాని ప్రస్తుము 10అడుగుల వరకు ఉధృతముగా ప్రవమిసుత ంది. ఈ వంతెన దాటే సమయంలో అదరమిరిస్తే ఇక అనంతలోకాలే అని అంటున్నారు. ఇక్కడ ఇప్పటికే చాలా వాహనాలు అదుపు తప్పి పడి పోయిన పంఘటనలు ఉన్నాయి. గతవారము ద్వాచక్రవాహదారులు అందులో పడి పోయారు అదృష్ట వశాత్తు ఒడ్డుకు చేరుకున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఈ వంతెన మీదు రెండు వాహనాలు ఎదురెదుగా వచ్చిన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో అదమిరిస్తే ఇక అంతే. నిత్యము అటు వైపు వెళ్లుతున్న అదికారుల చూడము తప్ప దాన గురించి పట్టించుకున్న పాపాలేదు. కేవలము కెసి అదికారులు నిర్లక్ష్యమే దానికి కారణము వాఈరి నిర్లక్ష్యానికి ఎవరు బలి అవుతారో ఎప్పుడు ఏమి జరుగుతుందో అర్థము కావమడుతో జిల్లా కలెక్టరు అయిన దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు11, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# హనుమంతరెడ్డి మృతి వైసిపి పార్టీకి తీరనిలోటు

- మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి. ఆగస్టు 11,ప్రభాతవార్త :** తుగ్గలి మండలం మామిళ్లకుంట గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు హనుమంతరెడ్డి మృతి వైసిపి పార్టీకి తీరనిలోటు అని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శనివారం గుండెపోటుతో మృతిచెందిన వైసిపి నాయకుడు హనుమంతరెడ్డి అంత్యక్రియలు ఆదివారం మామిళ్లకుంట గ్రామం లో జరిగాయి. ఈ అంత్యక్రియలలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పాల్గొని ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. హను మంతరెడ్డి కుటుంబానికి వైకాపా పార్టీ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి, వైసిపి నాయకులు తుగ్గలి మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సత్తప్ప, పార్టీ మండల కన్వీనర్ నాగేష్ యాదవ్, జడ్పిటిసి పులికొండ నాయక్, ఎంపిపి ఎర్రనాగప్ప, వైసిపి నాయకులు ఎద్దులదొడ్డి విజయ్, భూపాల్‌రెడ్డి, బొల్లపల్లి టైలర్ వెంకటేశ్వర్‌రెడ్డి, వివిధ గ్రామాల నుండి వచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

- ఎంపీ బస్తిపాటి



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 11, ప్రభాతవార్తః**

రాయలసీమ యూనివర్శిటి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎంపీ బస్తిపాటి నాగరాజు యూనివర్శిటి వీసీ ఎన్‌టికే నాయక్‌కు స్పష్టం చేశారు. ఈసందర్భంగా యూనివర్శిటి వీసీ ఎన్‌టికే జనార్థన్, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు ఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీసీ యూనివర్శిటిలోని పలు సమస్యలు ఎంపీ దృష్టికి తెచ్చారు. ప్రధానంగా నీటి సమస్య ఎక్కువగా ఉందని, 3 సంవత ్సరాలుగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులకు జీతాలు రావడం లేదని, చాల సంవత ్సరాలుగా బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. స్పందించిన ఎంపీ బస్తిపాటి యూనివర్శిటి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామి ఇచ్చారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు; డీయస్పీ



**ఆదోనిటౌన్, ఆగస్టు11, ప్రభాతవార్త;** అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని, శాంతిభద్రత లకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని నూతన డీయస్పీ సోమన్న హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఆయన డీయస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ తాను గుంటూరు సీఐడీ శాఖలో డీయస్పీగా పనిచేస్తూ బదిలీపై ఆదోనికి రావడం జరిగిందన్నారు. తాను గతంలో ఆదోని తాలూకా పోలీస్‌స్టేషన్ సీఐగా కూడా పనిచేసినట్లు చెప్పారు. డివిజన్ పరిధిలో మట్కా, క్రికెట్, బెట్టింగ్, పేకాట, గంజాయి మొదలైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కర్నూలు జిల్లాపై తనకు పూర్తి అవగాహన ఉందని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఇక్కడున్న డీయస్పీ శివనారాయణస్వామి పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ అయ్యారు.

# ప్రజలను నదిలోకి దిగనివ్వకూడదు..

- ఎస్‌డిఆర్‌ఎఫ్ టీంలను సిద్ధంగా ఉంచుకోవాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**ఆదోని, ఆగస్టు 11, ప్రభాతవార్త**

తుంగభద్ర డ్యాం 19వ గేటు కొట్టుకుపోయిన సందర్భంగా 90వేల క్యుసెక్కుల నుండి లక్ష క్యుసెక్కుల నీరు విడుదల చేసినందున మంత్రాలయం, కౌతాళం, నందవరం, సి బెళగల్ తహాశీల్దార్లు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ఆదేశించారు. ఆదివారం ఎస్‌పి, సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, జలవనరుల శాఖ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు, తహాశీల్దార్లతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం 19వ గేటు కొట్టుకుపోవడంతో దండోరా, మైక్ అనౌన్స్‌మెంట్ ద్వారా ప్రజలకు నీటి విడుదల విషయాన్ని చెప్పాలన్నారు. ప్రజలను నదిలోకి దిగనివ్వకూడదన్నారు. ఆదివారం రాత్రి ఏపి బార్డర్‌లోకి నీరు వస్తుందని సోమవారం ఉదయం మంత్రాలయం, సాయంత్రం సుంకేసుల చేరుతుందని రాత్రి వదిలిన 40వేల క్యుసెక్కుల నీరు మేలిగనూరు క్రాస్ అయ్యిందని అందువల్ల విఆర్‌ఓలు, విఆర్‌ఏలు, పంచాయతీ సెక్రటరీలను ఉంచి ప్రజలు నదిలోకి దిగకుండ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎస్‌డిఆర్‌ఎఫ్ టీంలను సిద్ధంగా ఉంచుకోవాలని, టీంలు వచ్చేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌ను ఆదేశించారు. డిఆర్‌ఓ మధుసూదన్‌రావు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారి అనుపమ, జిల్లా ఫిషరీస్ అధికారి శ్యామల, ఎస్‌డిఆర్‌ఎఫ్ ఇంచార్జ కమాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మరమత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త :** తుంగభద్ర డ్యాం గేటు మరమత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిలు అన్నారు. ఆదివారం కర్ణాటక రాష్ట్రంలోని హొస్పేట దగ్గరున్న తుంగభద్ర డ్యాం 19వ గేటు కొట్టుకు పోయిందన్న సమాచారం చేసుకున్న కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిలు గేటు స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం నుండి కర్ణాటక, ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు తాగు, సాగునీరు అందుతుందన్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన నియోజకవర్గంలో వర్షాలు లేక రైతన్నలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న సందర్భంలో తుంగభద్ర డ్యాం గేటు కొట్టుకు పోవడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతారన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకుని టిబి డ్యాం అధికారులు గేటు మరమత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే నదితీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే భూమి పూజ

- గుంటుపల్లి గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఓల్డేజ్‌హోం నిర్మాణం...
- స్థల, నిర్మాణ దాతలను అభినందించిన ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు...

**వెల్దుర్తి, ఆగస్టు11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామ సమీపంలో శ్రీ సీతారామాంజనేయ ఆశ్రమం(వృద్ధాశ్రమానికి) ఆదివారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే హోదాలో గ్రామానికి చేరుకున్న కెఇ శ్యాంబాబుకు గ్రామ నాయకులు ఈదుల వెంకటరాముడు ఆధ్వర్యంలో మేళతాళాలు, బాణసంచా, పూలతో ఘనస్వాగతం పలికారు. జిల్లా, మండల తెదేపా నాయకులు, స్థల నిర్మాణదాతలతో కలిసి ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు వృద్ధాశ్రమానికి భూమి పూజ చేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమం చేస్తున్న స్థల, నిర్మాణదాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, మండల నాయకులు యల్. నగరం విజయమోహన్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు టిఇ. బలరాంగౌడ్, మాజీ ఎంపిపి యల్. ఇ. జ్ఞానేశ్వర్‌గౌడ్, ఆశ్రమ స్థలదాతలు, నిర్వాహకులు తాటికొండ మధుబాబు, వాసంతి, పవన్‌చౌదరి, మాజీ సర్పంచ్‌లు జయరాముడు, మధుసూధన్‌రెడ్డి, రామక్రిష్ణ ఆచారి, కోట్రా భాస్కర్‌శెట్టి, రత్నాపల్లి ఆనంద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువును తలపిస్తున్న ఆర్‌టిసి ప్రాంగణం

- ప్రాంగణంలో మోకాళ్ళలోతు ఆగిన వర్షపునీరు

**మంత్రాలయం, ఆగస్టు 11,ప్రభాతవార్త:**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగణం చెరువును తలపిస్తోంది. బస్టాండ్ ప్రాంగణంలో ఎటు చూసినా వర ్షపునీరు, డ్రైనేజీనీరు ఆగివున్నాయి. సుమారు మోకాళ్ళలోతు వరకు నీరు నిల్వవుండడంతో ప్రయాణికులు, శ్రీ రాఘవేంద్రస్వామి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఏపినుండే కాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రానుండి భక్తులు అధిక సంఖ్యలో మంత్రాలయం వస్తూ ఉంటారు. వచ్చిన భక్తులకు ఈ డ్రైనేజీనీరు స్వాగతం పలుకుతున్నాయి. ప్రతినిత్యం ఈ నీటిలో పందులు, కుక్కలు ఆవాసాలుగా చేసుకొని ఉంటున్నాయి. అసలే వర్షాకాల ం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటాయి. అయితే ఆర్‌టిసి అధికారులు కాని, శ్రీమఠం యాజమాన్యం కానిదీనిపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నట్లు ప్రయాణికులు, భక్తులు ఆరోపిస్తున్నారు. కేవలం భక్తులు అందించే కానుకలపై, డొనేషన్లపై శ్రద్ధచూపే శ్రీమఠం యాజమాన్యం భక్తులకు కల్పించే కనీస అవసరాలపై కూడా దృష్టి సారించాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్‌టిసి ప్రాంగణంలో నిల్వవున్న నీటిని తొలగిచాలని భక్తులు కోరుతున్నారు.

